క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

తలమడుగు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని పల్సి(బి), గ్రామంలో ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా స్టీల్ దుఖకాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలను మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విట్టల రుక్మాబాయి, ఐకేపీ ఏపీఎం స్వామి, వసుంధర, పంచాయతీ కార్యదర్శి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి


రికార్డులు పరిశీలిస్తున్న డీసీఎస్‌వో వాజీద్ అలీ

ఇచ్చోడ: రేషన్ షాపుల ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజీద్ అలీ అన్నారు. మంగళవారం మండలంలోని ముఖరా(బి) రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ జాదవ్ రామారావు, మాజీ సర్పంచ్ అడవ్ మారుతి, గ్రామస్తులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఉట్నూర్‌రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు, నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

'రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలి'


మాట్లాడుతున్న అడ్డి భోజారెడ్డి

కైలాస్‌నగర్: రైతు రుణమాఫీ, ఖానాపూర్ చెరువు ఆక్రమణల గుర్తింపుపై ప్రజలను రెచ్చగొట్టే వాఖ్యలు మానుకోవాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ధర్నాలు చేయడం హాస్యాస్పందగా ఉందన్నారు. బీజేపీ నాయకులను చూసి ప్రజలు నవ్వుతున్నారన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఖానాపూర్ చెరువులో ఆక్రమణల తొలగింపుతో ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా చూసే బాధ్యత తమదేనన్నారు. నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, గిమ్మ సంతోష్, కిషన్, ఆశమ్మ పాల్గొన్నారు.

పురుషోత్తంను ఆదర్శంగా తీసుకోవాలి

ఇంద్రవెల్లి: డీఎస్సీలో 18వ ర్యాంక్ సాధించిన మండల కేంద్రంలోని మిలింద్‌నగర్‌కు చెందిన పురుషోత్తంకు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎస్జీటీ ఉద్యోగం సాధించిన పురుషోత్తంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కామ్‌రాజ్ వాగ్మారే, పరత్‌వాగ్ సందీప్, ఉత్తం సూర్యవంశీ, సునీల్ కాంబ్లే, శివరాజ్ పవార్, మస్కే రాజువర్ధన్, మస్కే లక్షణ్, సోమోరే గౌతం, సోన్‌కాంబ్లే జితేందర్, భారత్, వాగ్మరే శక్తి పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు ముందుకు రావాలి

ఆదిలాబాద్: దేశ సమగ్రతకు యువత ముందుకు రావాలని జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐలవ్ ఆదిలాబాద్ సెల్ఫీ పాయింట్ నుంచి ఆదిలాబాద్ రైడర్స్ క్లబ్ బైక్ ర్యాలీని మంగళవారం వారు ప్రారంభించారు. దేశ ఐక్యతను కాంక్షిస్తూ ఆదిలాబాద్ నుంచి లడఖ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ ర్యాలీ 7వేల కిలోమీటర్లు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎనిమిది మంది రైడర్లు ఆదిలాబా ద్ నుంచి నాగ్‌పూర్, ఝాన్సీ, జైపూర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ మీదుగా లడఖ్ వరకు ఇందులో పాల్గొంటారని తెలిపారు. ఇందులో బైక్ రైడర్లు విజయ్‌కుమార్, అనిల్, భరత్, విజ్ఞాన్, ఆదిల్, లేవిశ్, శంకర్, హరి ఉన్నారు.


ఆదిలాబాద్‌టౌన్: బతుకమ్మలతో లెక్చరర్లు, విద్యార్థినులు


ఆదిలాబాద్‌టౌన్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ముందస్తు పూల సంబురం

ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాలల్లో, కళాశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ కోలాటాలు వేస్తూ.. సందడి చేశారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. – సాక్షి, నెట్‌వర్క్


ఇచ్చోడ: మేడిగూడ ఆశ్రమ పాఠశాలలో..


ఇంద్రవెల్లి: ముత్నూర్‌లో బతుకమ్మ సంబురాలు


ఉట్నూర్‌రూరల్: ఎంపీయూపీఎస్ పాఠశాలలో..


నేరడిగొండ: బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు


తాంసి: బతుకమ్మలతో చిన్నారులు


నార్నూర్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



తలమడుగు: బతుకమ్మలతో విద్యార్థినులు


బేల: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


బోథ్: సొనాల జెడ్పీ పాఠశాలలో..

'దాడి అప్రజాస్వామికం'

ఆదిలాబాద్‌టౌన్: హైడ్రా బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాహనంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

ఆదిలాబాద్‌టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎల్ఐసీ అసిస్టెంట్ మేనేజర్ మహేందర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్‌నగర్‌లోని ఆర్పీఎల్ పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అన్నదానం జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉట్నూర్ డిపో మేనేజర్ కల్పన ఆదేశాల మేరకు మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్యూఆర్ కోడ్, రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఉట్నూర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఇచ్చోడ: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండలంలోని గేర్జం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

బోథ్: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంగీతను బోథ్ మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ప్రసాద్ శాలువాతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధిలో తమవంతు సహకారం ఉంటుందన్నారు. స్థానిక సామాజిక సేవకుడు వెంకటేశ్ ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. సంగు స్వామి, గంగయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

నిరంతర సాధనతోనే విజయం

ఆదిలాబాద్: నిరంతర సాధనతోనే విజయం సాధించవచ్చని జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం ఎస్జీఎఫ్ జిల్లాస్థాయి కరాటే ఎంపిక పోటీలను ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. క్రీడల్లో ఎప్పటికప్పుడు మెలకువలు అలవర్చుకుంటేనే గట్టి పోటీని ఇవ్వచ్చన్నారు. జిల్లాస్థాయి పోటీల్లోనే కాకుండా రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావు, పోటీలు


పోటీలు ప్రారంభిస్తున్న పార్థసారథి, గోవర్ధన్‌రెడ్డి

ఆర్గనైజర్ రాష్ట్ర పాల్, జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే తక్షణమే నిలిపివేయాలి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువులో ఆక్రమణల గుర్తింపు కోసం అధికారులు చేపట్టిన సర్వేను తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఖానాపూర్, బొక్కల్‌గూడ, కోలిపూర కాలనీల్లోని ఖానాపూర్ చెరువు పరిధిలోని పలు ఇళ్లు బఫర్‌జోన్‌లో ఉన్నట్లుగా స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రజలను భయాందోళనకు గురిచేసేలా మార్కింగ్ చేశారన్నారు. అధికారుల నిర్వాకంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కౌన్సిలర్లు బండారి సతీష్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం: మంత్రి మెడలో పూలమాల వేయడాన్ని తప్పుడుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. మెదక్ పర్యటనలో మంత్రి కొండా సురేఖ మెడలో చేనేత నూలుదండ వేసి, చేనేత వృత్తిదారుల సమస్యలు వివరించి, పరిష్కరించాలని ఎంపీ రఘునందరావు కోరారని పేర్కొన్నారు. పేళ్లైంది కల్యాణలక్ష్మి ఎప్పుడు అంటూ ప్రచారాలు చేశారని పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సోనియా, నేరెళ్ల లక్ష్మి, కమర్ బేగమ్, జుబేదా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంచికట్ల ఆశమ్మ

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఉట్నూర్‌రూరల్: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ మొగిలి అన్నారు. మంగళవారం శ్రీపూలాజీ బాబా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కల్చర్‌ఫెస్ట్‌ను మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల సంస్కృతి సాంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. అనంతరం సీఐ మొగిలి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి చెడు ప్రభావం చూపే వయస్సు ఇదేనన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషు, ఎస్సై మనోహర్, కళాశాల డైరెక్టర్ రితేశ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు 'ఉపాధి'

- హోంగార్డు, ఆశ కార్యకర్తలు కూలీ పనిచేసినట్లు గుర్తింపు
- ఎంపీడీవో సంతకాలు లేకుండానే బిల్లుల చెల్లింపులు
- బోథ్ ప్రజావేదికలో వెలుగు చూసిన బాగోతం

బోథ్: ఎలాంటి ఆసరాలేని కూలీలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెడితే.. పలువురు అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది కలిసి ప్రభుత్వ రంగంలో ఉద్యోగులుగా ఉన్న వారిని ఉపాధిహామీ పథకంలో చేర్పించి, వారికి ఉపాధి కలిస్తున్నారు. బోథ్ మండలంలోని ఓ హోంగార్డు, ఆశ కార్యకర్తలు ఉపాధిహామీ పథకంలో చేరారు. వీరు ఉపాధిహామీ పథకంలో కూలీ పనులు చేసినట్లు గుర్తించి, బిల్లులు సైతం మంజూరు చేశారు. ఈవిషయం సోమవారం బోథ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2022 నుంచి 2024 వరకు చేపట్టిన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ నిర్వహించారు. రెండేళ్లలో మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఉపాధి పనులకు సంబంధించిన ప్రజావేదికలలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు పలు లోపాలను వివరించారు. ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులను పిలిచి డీఆర్‌డీవో కుటుంబరావు వివరణ తీసుకోవడంతో పాటు రికవరీ చేయాలని ఆదేశించారు. మస్టర్లపై ఎంపీడీవో, ఏపీవో సంతకాలు లేకుండానే బిల్లులు చెల్లించినట్లు ప్రజావేదికలో వెల్లడైంది. పలు చోట్ల అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల్లో అక్రమాలు జరిగాయని నిర్ధారించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు..

మండలంలోని పార్డి గ్రామ పంచాయతీ పరిధిలో ఓ హోంగార్డు ఉపాధిహామీ పనులు చేసినట్లు సామాజిక తనిఖీ బృందం తనిఖీల్లో బయట పడింది. అలాగే పొచ్చెరలో ఓ అటెండర్, ఓ గ్రామంలో ఆశ కార్యకర్తలు ఉపాధిహామీ పనులు చేసినట్లు, వారి బిల్లులు తీసుకున్నట్లు నిర్ధారణ చేశారు. దీంతో సదరు ఉపాధి సిబ్బందిపై వేటు వేస్తామని డీఆర్‌డీవో కుటుంబరావు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ కృష్ణారావు, ఎంపీడీవోలు రమేశ్, జీవన్ రెడ్డి , ఏపీవో జగ్దేరావ్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఆర్‌డీవో కుటుంబరావ్

గాంధీ పార్కులో స్వచ్ఛత హీ సేవా

కైలాస్‌నగర్: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రమదానం నిర్వహించారు. రిలయన్స్ సంస్థ ఉద్యోగులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కలిసి పార్కులోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అవికిరణ్, సానిటరీ అసిస్టెంట్ పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

ఇచ్చోడ: నియమ నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఎంఈవో కేతావత్ బిక్కు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిప్రతం అందచేశారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. హెచ్‌వోపీ 2024 ఈఎల్ ప్రాసిడింగ్‌ను సంబంధిత కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ విఠల్, శ్యాంసుందర్, భూమన్న, లక్ష్మణ్, శ్రీధర్, మురళి, దేవిదాస్, సంజీవ్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మల్టీపర్పస్ వర్కర్లదే బాధ్యత

ఇంద్రవెల్లి: గ్రామాల్లో నీటి సరఫరా బాధ్యత మల్టీపర్పస్ వర్కర్లదేనని డీఆర్‌డీవో సాయన్న అన్నారు. గ్రామాల్లో నీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ కార్మికులకు నీటి సరఫరాపై నాలుగు రోజులు నిర్వహించి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ పొందిన కార్మికులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోండి

నార్నూర్: మిషన్ భగీరథ ద్వారా గ్రామ మంచినీటి సహాయకులు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జవహర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సందర్శించి గ్రామపంచాయతీ సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో స్వప్న శీల, ఆర్‌బ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ రొడ్డ, తిరుపతి, అస్లం, కిరణ్ పాల్గొన్నారు.


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీడీవో

గతేడాది భార్య పోలీస్.. నేడు భర్త టీచర్‌గా ఎంపిక

తాంసి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుటుంబంలో ఒక్కరు ప్రభుత్వ కొలువు సాధించడమే గగనం. ఈక్రమంలో భార్యభర్తలు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు. భీంపూర్ మండలంలో మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కరంజి(టి) గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన నల్ల కృష్ణవేణి, దత్తు దంపతులు ఇద్దరు ఏడాది కాలంలోనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. దత్తు సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా (సోషల్) విభాగంలో జిల్లాస్థాయిలో 4వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కాగా భార్య కృష్ణవేణి గతేడాది వెలువడిన పోలీస్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది.


ఉద్యోగాలు సాధించిన నల్ల కృష్ణవేణి, దత్తు

'తతప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతాలు'

ఎదులాపురం: హైడ్రా విషయంలో ప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. అక్రమ కూల్చివేతలను వ్యక్తిగతంగా పార్టీ పరంగా సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మూసి నది చుట్టూ 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కేసీఆర్ స్వయంగా వెల్లడించారని, వాటిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని చెప్పాడని గుర్తు చేశారు. నాయకులు షేక్ పాషా, కుంటాల రమేశ్, గణేష్, బెజ్జంకి నర్సింగ్ రావు, అశోక్, బాబా, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముడుపు ప్రభాకర్‌రెడ్డి